పనుల జాతరలో జోరుగా భూమిపూజలు

- పలు చోట్ల పనులకు శంకుస్థాపన చేసిన నాయకులు, అధికారులు
- గ్రామాల్లో అభివృద్ధి పనులపై హర్షం



సాలంపాడ్‌లో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న అధికారులు, నాయకులు

బాల్కొండ/బోధన్/రుద్రూర్/రెంజల్/మాక్లూర్/కమ్మర్‌పల్లి/వేల్పూర్/నందిపేట్/మోర్తాడ్/పెర్కిట్: ప్రజాపాలనలో పనుల జాతరలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా పలు చోట్ల నాయకులు, అధికారులు పనులకు భూమి పూజ, శంకుస్థాపనలు చేశారు. పనుల ప్రారంభమై హర్షం వ్యక్తమవుతోంది. బాల్కొండ, మెండోరా మండల కేంద్రాల్లో పనులను మండల ప్రత్యేకాధికా రు లు రసూల్‌బీ, ఆంజేయులు, ఎంపీడీవోలు, విజయ్ భాస్కర్ రెడ్డి, కొండా భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. సాలూర మండలం సాలంపాడ్, మందర్నా, సాలూర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు భూమి పూజ చేశారు. రుద్రూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో రూ.12లక్షలతో నూతనంగా నిర్మించే అంగన్‌వాడీ భవనానికి అధికారులు, స్థానిక నాయకులు భూమి పూజ నిర్వహించారు. రెంజల్ మండలం కందకుర్తి, అంబేద్కర్‌నగర్ గ్రామాలకు మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు మండల పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్‌తో పాటు అధికారులు భూమిపూజ నిర్వహించారు. కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూర్‌లో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులకు ఏఎంసీ చైర్మన్ పి. నర్సయ్య భూమిపూజ చేశారు. ఎడపల్లి మండలం అంబం(వై)లో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మానానికి జీపీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు మాక్లూర్ మండలం సట్టాపూర్ తండా, వేణుకిషాన్‌నటర్‌తండా, గాలిబ్‌నగర్, మెట్‌పల్లిలలో జీపీ భవన నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులు భూమిపూజ చేశారు.మొక్కలు నాటారు. నందిపేట మండలం జోర్‌పూర్, మల్లారం గ్రామాలలో జీపీ భవన నిర్మాణాల కోసం మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. వేల్పూర్ మండలం రామన్నపేట్, పచ్చలనడ్కుడ, వాడి గ్రామాలలో పశువుల షెడ్లు వేయడానికి స్థానిక నాయకులు, అధికారులు మార్కింగ్ ఇచ్చారు.ఏర్గట్ల, మోర్తాడ్, భీమ్‌గల్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు, అధికారులు భూమిపూజ చేశారు. ఆలూర్ మండల కేంద్రంలో పనుల జాతరలో భాగంగా మొక్కలను నాటారు. మండల ప్రత్యేక అధికారి, జేడీఏ విజయ లక్ష్మి, ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, జీపీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జోర్‌పూర్‌లో జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు



సట్లాపూర్‌తండాలో.. ఎంపీడీవో బ్రహ్మనందం



రామన్నపేట్‌లో మొక్కలు నాటుతున్న నాయకులు



మోర్తాడ్ మండలం దోన్‌పాల్‌లో ..



రుద్రూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి..



అంబేద్కర్‌నగర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి..



హసాకొత్తూర్‌లో.. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య



బాల్కొండలో షెడ్డును ప్రారంభిస్తున్న ఎంపీడీవో



ఆలూర్ మండల కేంద్రంలో ...

క్లుప్తంగా

ట్రాన్స్‌ఫార్మర్ గద్దె ఎత్తు పెంచిన అధికారులు



సాక్షి ఎఫెక్ట్..

వర్ని: వర్ని మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికతో ఈనెల 5 న ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం భూమికి సమాంతరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు స్టాండ్ బిగించి ఎత్తు పెంచి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు. సబ్ ఇంజనీర్ బాలకిషన్, ఎస్ఎల్ఐ వేణుగోపాల్,లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, లైన్ మెన్ చిన్న బాబు, జేఎల్ఎం సిద్దు పాల్గొన్నారు.

కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి



బాల్కొండ: వృద్ధులు, వికలాంగుల, కిషోర బాలికల కొత్త మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాచయ్య అన్నారు. శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన మహిళ సమాఖ్య సమావేశానికి ఆయన హాజరై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎల్ పుష్ప, ఏపీఎం గంగారాం, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ టీఎన్జీవో యూనిట్ సభ్యులు సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియను తన కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సభ్యులు సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కారించారు. అనంతరం టీఎన్జీవో యూనిట్ సభ్యులు ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకులంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, కార్యదర్శి విశాల్, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, విక్రమ్, వికాస్, దిలీప్, మోహన్ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ హెచ్‌ఎంలు



రెంజల్/పెర్కిట్ (బోధన్): మండలంలోని దూపల్లి, నీలా గ్రామాల్లోని హైస్కూల్‌లలో ఖాళీగా గెజిటెడ్ హెచ్‌ఎంలను పదోన్నతుల్లో భాగంగా విద్యాశాఖ భర్తీ చేసింది. శుక్రవారం ఆయా పాఠశాలల్లో హెడ్మాస్టర్‌లు బాధ్యతలు చేపట్టారు. దూపల్లి హెచ్‌ఎంగా నందిపేట్ మండలం నుంచి మాధవరెడ్డి, నీలా హెచ్‌ఎంగా గొత్తగూడెం నుంచి ఆది నారాయణలు బదిలీ పై వచ్చారు. వారికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండలంలో ప్రధానోపాధ్యాయులుగా విదులు నిర్వహిస్తూ గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతి పొందిన వారిని పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో రాజ గంగారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పీ నవీన్, కృష్ణా రెడ్డి, పీ జగదీశ్వర్, నరహరి, ముజీబుద్దీన్, సిరిల్ రావు, సీహెచ్ జగదీశ్వర్ గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతి పొందారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో పలు అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారి, డీసీవో శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీవో గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, నర్సరీలు, ప్లాంటేషన్‌ను పరిశీలించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

200 దాటుతున్న ఓపీ

- బాల్కొండలో విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఒక్కరే వైద్యుడు ఉండటంతో గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి



బాల్కొండ ప్రభుత్వాసుపత్రిలో మందుల కోసం క్యూ కట్టిన రోగులు

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని క్లస్టర్ ప్రభుత్వాస్పత్రిలో రోజుకు 200 మంది కంటే ఓపీ వస్తున్నారు. ఉదయం నుంచి సా యంత్రం వరకు జ్వరాలతో బాధపడుతు న్నా వారు అనేక మంది వస్తున్నారు. ఆస్పత్రిలో ఇద్దరు వైద్యులు, మరో ఆయుర్వేద వైద్యుడు ఉన్నారు. అందులో ఒకరు డిప్యూటేషన్‌పై వస్తున్నారు. మరొకరు శుక్రవారం సెలవుపై వెళ్లారు. దీంతో ఒక్క ఆయుర్వేద వైద్యుడు మాత్రమే వైద్యసేవలను అందించాడు. దీంతో రోగులు గంటల తరబడి ఆస్పత్రిలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వారం రోజులుగా వర్షాలు కురిసి, గత రెండు రోజుల నుంచి ఎండలు దంచికొట్టడంతో గ్రామాల్లో విష జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయి. వైద్యుల కొరతను తీర్చాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

బ్యాంకుల భద్రతపై ఆరా

మాక్లూర్ : మండలంలోని మాణిక్‌బండారు చౌరస్తా వద్ద ఉన్న బ్యాంకుల భద్రతను శుక్రవారం మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ బ్యాంకు మేనేజర్లతో కలిసి భవనాల పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, బ్యాంకులకు ఉన్న భద్రతా లాకర్ల తో పాటు కిటికీలు, ప్రధాన డోర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాంక్ మేనేజర్లకు ఎస్ఐ రాజశేఖర్ తగిన సూచనలు ఇచ్చారు. బ్యాంకులకు అనుమానిత వ్యక్తులకు వస్తే సమాచారం అందించాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.

ఆయిల్ పాం సాగుతో అధిక లాభాలు



ఆలూర్‌లో మాట్లాడుతున్న బండారి శ్రీనివాస్

పెర్కిట్/బాల్కొండ/రుద్రూర్/వేల్పూర్ : ఆయిల్ పాం సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని జిల్లా ఉద్యనవనశాఖ అధికారి బండారి శ్రీనివాస్ అన్నారు. ఆలూర్‌లో శుక్రవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పాం సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పంట మార్పిడి విధానంలో భాగంగా రైతులు ఆయిల్ పాం వైపు మొగ్గు చూపాలన్నారు. ఆయిల్ పాం పంటల సాగు పై సబ్సిడీకి ఈ సంవత్సరమే ఆఖరని బాల్కొండ ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్ అన్నారు. బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామంలో రైతులకు ఆయన అవగాహన కల్పించారు. కోటగిరి మండలం అడ్కాస్ పల్లి గ్రామంలో ఆ యిల్ పాంపై నిర్వహించిన అవగాహన సదస్సులో బోధన్ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ వాహిద్ మాట్లాడారు. ఆయిల్ పాం సాగుతో ఆదాయం ఎక్కువ వస్తుందన్నారు. వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో రైతులకు శుక్రవారం ఆయిల్‌పాం సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో మండల వ్యవసాయాధికారి శృతి మాట్లాడారు. ఈకార్యక్రమంలో అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



మాణిక్‌భండార్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీజేపీ నాయకుడు శివలాల్

మాక్లూర్/బాల్కొండ/వేల్పూర్ : మండలంలోని మాణిక్‌భండార్ గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం స్థానిక బీజేపీ నాయకుడు శివలాల్ అందించారు. గ్రామంలో ఐదుగురు బాధితులకు మంజూరైన రూ.54,700 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఆదేశానుసారం అందజేసినట్టు శివలాల్ తెలిపారు. బీజేపీ బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు అర్జున్‌సింగ్, అనీల్‌కుమార్, లక్ష్మన్, గోవర్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు.బాల్కొండ మండలం జలాల్‌పూర్ కు చెందిన ఇద్దరు బాధితులకు మంజూరైన రూ.43వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. నాయకులు మోహన్‌రెడ్డి, గంగారెడ్డి, సంజీవ్, కుంట శేఖర్, రంజిత్, దేవేందర్ తదితరులున్నారు. వేల్పూర్ మండలం మోతెలో రాజుల రాజుకు మంజూరైన రూ. 56 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు భగవాన్‌దాస్, సురేష్, రాజేందర్, రాజేశ్వర్, మదన్, గంగారెడ్డి, సంజీవ్, రవికాంత్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

ఆర్మూర్‌టౌన్: యూరియా కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కాలేజీలో సీపీఎం ఆర్మూర్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేవలం రెండున్నర లక్షల టన్నులే సరఫరా చేశారన్నారు.ఆర్మూర్ ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు, రమేష్ బాబు, కొండ గంగాధర్, వెంకటేష్, ఎల్లయ్య తదితరులున్నారు.

విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలి



బీసీ గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

మోర్తాడ్: గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అంకిత్ సూచించారు. మోర్తాడ్‌లోని మహాత్మ జ్యోతీబా పూలే గురుకుల పాఠశాలతో పాటు కస్తూర్బా పాఠశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదులతో పాటు బాత్‌రూంలు, టాయ్‌లెట్లు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో తిరుమల, ఎంఈవో సమ్మిరెడ్డి, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, కస్తూర్బా ప్రత్యేకాధికారి స్వప్న ఉన్నారు.

ఆర్టీసీ సౌకర్యాలను ఉపయోగించుకోవాలి



వేల్పూర్: ఆర్టీసీ ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలని ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని లక్కోర గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసిస్టెంట్ మేనేజర్ సావిత్ర, లక్కోర వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌బీవీఆర్‌ఆర్ జయంతి



ఆర్‌బీవీఆర్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వేల్పూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో గురడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన విద్యారంగంలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు తొలి విడత బిల్లులు మంజూరు

మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి బెస్‌మెట్ దశ పనులు పూర్తి చేసుకున్నవారికి తొలి విడతగా రూ.లక్ష చొప్పున సాయం అందింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నలుగురు లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమైందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బద్దం రాజశేఖర్, రొక్కం మురళి, కుంట శ్రీనివాస్, లచ్చల గంగారెడ్డి, మారోడి సురేష్, బట్టాపూర్ సంతోష్, అనిల్, గోపి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో నేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియ

ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/కమ్మర్‌పల్లి : ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్‌హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వహకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పోలీసుల పర్యవేక్షణలో నిమజ్జనం కొనసాగుతుందన్నారు. మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో బ్రహ్మనందం, ఎస్సై రాజశేఖర్, విద్యుత్‌శాఖ ఏఈ మిథున్‌లు సమావేశమై గణేశ్ ఉత్సవాల్లో ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడారు. భారీ విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలు సరి చూసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ సాయి బాబాగౌడ్, ఏసీపీ వెంకటేశ్వరెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, ఏడీఈ కృష్ణ, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ట్రాన్స్‌కో ఏఈ అన్నయ్య, మెడికల్ ఆఫీసర్ నరసింహాస్వామి పలు పార్టీల నాయకులు, వివిధ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న వి. ప్రణవి, ఎన్. శ్రీనిధి అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో ఆంద్రయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ నెల 23 వ తేదీ నుంచి ఆసిఫాబాద్ జిల్లా గౌహటీ లో జరగనున్న 71వ రాష్ట్ర స్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులతో పాటు, పీడీ నగేష్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీసీలకు ఎత్తిపోతల నీరు విడుదల

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్(డీసీ)కు శుక్రవారం చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం నీటిని శుక్రవారం విడుదల చేశారు. మోర్తాడ్‌లో ఎత్తిపోతల పథకం పంప్‌హౌజ్‌లో మోటార్ పంపులు ఆన్ చేసి నీటి విడుదల చేపట్టారు. డీసీలకు చేరిన నీరు చెరువుల వైపు ప్రవహిస్తోంది. కాంగ్రెస్ నాయకులు డీసీ వద్దకు చేరుకొని నీటిని పరిశీలించారు.

విద్యార్థి పోరుబాట విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ అన్నారు. ఆర్మూర్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. నాయకులు నిఖిల్, రవి, కార్తీక్, దినేష్, భరత్, తిరుపతి, ప్రేమ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘ భవన నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరు

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలో మేరు సంఘ భవన నిర్మాణానికి ఎంపీ నిధులు రూ. 4 లక్షలు మంజూరు కావడంతో అందుకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను శుక్రవారం సంఘ సభ్యులకు బీజేపీ నాయకులు అందజేశారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్, నాయకులు అరేపల్లి నర్సయ్య, లింగాగౌడ్, చిన్నయ్య, బూసంసత్యనారయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లలో నీటి నిల్వలను తొలగించాలి

ఆర్మూర్‌టౌన్: ఇళ్లలో నిలువ ఉన్న నీటి నిల్వలను తొలగించాలని డాక్టర్ శ్రేయ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రాజారాంనగర్, వినాయక్‌నగర్, కెనాల్ కట్టపై యూపీహెచ్‌సీ, మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రేయ మాట్లాడారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, జగదీష్, ఎఎన్‌ఎంలు ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభం

వర్ని (మోస్రా): మండలంలోని తిమ్మాపూర్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టిన అంగన్‌వాడీ భవనాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. శనివారం నుంచి పిల్లలకు నూతన భవనంలో విద్య బోధన ,పౌష్టికాహారం అందజేస్తామని ఐసీడీఎస్ సీడీపీవో పద్మజ వెల్లడించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రైతు ప్రథమ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా నాయకులు కె.గంగాదర్ కోరారు. నాయకులు వసంతరావు, రాజలింగం, రాములు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

బోధన్‌టౌన్ (బోధన్): వినాయక మండపాల వద్ద వసతులు కల్పించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులేటి గోపి కిషన్ అన్నారు. ఈమేరకు బీజేపీ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మోస్రా తహసీల్దార్‌కు..

వర్ని (మోస్రా): మండలంలోని గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మోస్రా తహసీల్దార్‌కు రాజశేఖర్ కు మండల బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గణేష్, హన్మ గౌడ్, పీఎసీఎస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ తహసీల్దార్‌కు..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో మంజూరైన పీహెచ్‌సీ భవనాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తు బీజేపీ నాయకులు తహసీల్దార్ ముజీబొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ..ఆసుపత్రి భవనం మంజూరై 20 నెలలు గడుస్తున్న ఇప్పటికి పనులు ప్రారంభం కాలేదన్నారు. నాయకులు లోక రాములు, జావిద్, గోపి నాథ్, నర్సయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలను వెంటనే చెల్లించాలని...

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల మరియు కళాశాలలో పని చేస్తున్న హెచ్‌బీటీ(హవర్లీ బేస్డ్ టీచర్లు)లు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. శుక్రవారం పాఠశాల ముందు నిరసన తెలిపారు. గత నాలుగు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

నేడు ఉపకరణాల గుర్తింపు శిబిరం

ఆర్మూర్ : ఆర్మూర్ సీఎస్ఐ బధిరుల ఆశ్రమ పాఠశాలలో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం, అలిమ్కో సంయుక్తంగా దివ్యాంగులైన విద్యార్థులకు సహాయ పరికరాలకు గుర్తింపు శిబిరాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఆర్మూర్ ఎంఈవో రాజ గంగారాం శుక్రవారం తెలిపారు. శిబిరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహించి ఉపకరణాలకు అర్హులను ఎంపిక చేస్తారు.

బోధన్: బోధన్ రాకాసీపేటజెడ్పీహెచ్ఎస్‌లో ఈనెల25న ఈశిబిరం నిర్వహిస్తున్నామని సాలూర ఎంఈవో రాజ మంజూష ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డ్, సదరం సర్టిఫికెట్, యూడీ ఐడీ కార్డ్, ఆదాయ ధృవీకరణపత్రం, వైట్ రేషన్ కార్డ్ జిరాక్స్, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకొని రావాలన్నారు.